
2 లో

శ్రీ కాటమరాజు ఆలయ స్థలం పరిశీలించిన అధికారులు

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 09 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 107

# ఉపాధి హామీలో కొత్త పుంతలు తొక్కుతున్న అవినీతి

- భారీగా చేతివాటం చూపిస్తున్న టీఏ లు
- ఆ అధికారి వారానికి ఒక్కరోజే వచ్చేది
- రావడం వసూలు చేసుకోవడమే పని
- లక్ష కి 20 వేలు ఇస్తేనే మస్టర్లకు పేమెంట్
- లేదంటే బ్రేక్ వేస్తాం అంటున్న టి ఏ లు....






అగ్ని న్యూస్,మార్కాపురం (మే 8): కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అవినీతి అధికారులకు కల్పవృక్షంగా మారింది. తర్లుపాడు మండలంలో 16 గ్రామపంచాయతీలు ఉన్నాయి.అయితే జాబ్ కార్డ్ హోల్డర్ ప్రతి ఒక్కరు 200 చెల్లించాల్సిందే. ఏపీవో, టి ఏ లు ఎఫ్ఏ లు యదేచ్చగా పంచుకుంటున్నారు.అయితే మండలంలో ఒక గ్రామ పంచాయతీలో బీఎఫ్టిగా పనిచేయాల్సిన వ్యక్తి క్వాలిఫికేషన్ డిగ్రీ ఉండడంతో పై అధికారులకి పెద్ద మొత్తంలో ముడుపులు చెల్లించుకుని ఆర్డర్ సాధించాడు. ట్రైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ గా కొనసాగుతున్నాడు. మండలంలో గానుగపెంట, పోతలపాడు, గొల్లపల్లి, సీతా నాగులవరం, సూరేపల్లి, కలుజువ్వలపాడు, తుమ్మలచెరువు , తాడివారిపల్లి, మీర్జాపేట తదితర గ్రామాలలో భారీగా వసూలు చేస్తున్నట్లు వినికిడి. మరి ఆడిట్ జరిగినప్పుడు గ్రామాలలో పనులు ఎలా గుర్తించాలా? ఏ వర్క్ ఏంటి అనేది ఆ అధికారులకే తెలియాలి.కొన్ని గ్రామాలలో ఒక వర్క్ ఐడీలో 10 లక్షలు చొప్పున వర్కులు జరుగుతుంటాయి. ఎక్కడ ఏ వర్క్ జరిగినా 20% వసూలు చేసి పై అధికారులకు ముట్ట చెప్పాల్సిన పరిస్థితి. మరి ఈ వసూలు చేసిన నగదులో 2 లో

## ఏకగ్రీవంగా గిద్దలూరు బార్ అసోసియేషన్ ఎన్నిక




అధ్యక్షులుగా శేష శయనారెడ్డి, ప్రధాన కార్యదర్శి గా తిరుమల ప్రసాద్

అగ్ని న్యూస్, గిద్దలూరు (మే 8): గిద్దలూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు గురువారం జరుగగా అధ్యక్షులు గా పాలుగుళ్ళ నాగ శేషశయనా రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ఆవులమంద తిరుమల ప్రసాద్, కోశాధికారిగా ముత్తుముల రంగారెడ్డి, ఉప కార్యదర్శి గా మోడీ పిచ్చయ్య, లైబ్రేరియన్ గా ఎమ్మె రైడర్ బాబు, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శి గా పాలుగుళ్ళ విజయ్ కుమార్ రెడ్డి,మహిళా కార్యదర్శి గా బుస్సా సంధ్యా రాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగగా ఉదయగిరి మల్లికార్జున రావు పైన బొడ్డు ప్రకాష్ ఘన విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో బొడ్డు ప్రకాష్ కు 33 ఓట్లు రాగా, ఉదయగిరి మల్లికార్జున రావు కు 10 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా పిడతల రాజ శేఖర్ రెడ్డి వ్యవహారించారు.ఎన్నికల తదనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీకి న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

## కనికట్టు లా ...నీటి తొట్టెల బాగోతం..!






- నాసిరకం కంకర,వాడుకకు పనికి రాని ఇటుక ముక్కలతో నీటి తొట్టెల నిర్మాణం
- నీటి సౌకర్యం లేని చోట బిల్లుల కోసం నీటి తోట్లు నిర్మాణం

అగ్నిన్యూస్,కొనకనమిట్ల(మే8): కొనకనమిట్ల మండలంలో నీటి తొట్టెల నిర్మాణానికి నాసిరకం కంకర,వాడుకకు పనికి రాని ఇటుక ముక్కలతో నీటి తొట్టెల నిర్మాణం చేపట్టారు.మండలంలో 30 నుంచి 40 నీటి తొట్లు మంజూరూ అయ్యాయని,ఒకొక్క నీటి తొట్టెకి వేలల్లో చెల్లిస్తున్నట్లు సమాచారం.నీటి తొట్టెల నిర్మాణం పశువుల కోసమా..లేక బిల్లుల కోసమా.. అని,జిల్లా స్థాయి అధికారులు స్పందించి నాసిరకంతో కట్టిన నీటి తొట్టెలు పరిశీలించి.. అవినీతికి పాల్పడ్డ అధికారుల పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

RK అగ్నిన్యూస్ The Power Of Truth
09 శుక్రవారం , మే 2025

## శ్రీ కాటమరాజు ఆలయ స్థలం పరిశీలించిన అధికారులు

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్, పెద్దారవీడు (మే 8):శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం యొక్క చుట్టు కొలతల గురించి, భూమి విస్తీర్ణం తెలుసుకునేందుకు రెవెన్యూ అధికారులు గురువారం ఆలయ పరిసరాలు పరిశీలించారు. ఇటీవల ఆలయ స్థలం సర్వే చేయించి, హద్దు రాళ్ళు వేయించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కు వెంకట త్రివినాగ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సబ్ కలెక్టర్ సూచనతో సంబంధిత శాఖల అధికారులు ఆలయ పరిసరాలు పరిశీలించారు. ఆలయ ప్రాంగణం మొత్తంపరిశీలించి, దేవస్థానం భూమి గురించి సర్వే చేయుటకు వెలుగొండ ప్రాజెక్టు సర్వేయర్ రామ్ గోపాల్ రెడ్డి, నాగేశ్వరరావు,ఆలయ ప్రాంగణం పరిశీలించారు. అందుకు సంబంధించి త్వరలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారుల సమక్షంలో సర్వేను నిర్వహించి శ్రీ కాటమరాజు గంగాభవాని దేవతల ఆలయానికి ఉన్నటువంటి భూముల వివరాలన్నీ రికార్డు మూలకంగా అందజేస్తామని సదరు ఉద్యోగస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి సుంకేసుల పాముల పోలురాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామిలో కొత్త పుంతలు తొక్కుతున్న అవినీతి

మొదటి పేజి తరువాయి ...

ఏపీఓ కి ఎంత ? టి ఏ ఏ లకి ఎంత ! ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంత ? జిల్లా అధికారులు కాస్త అధ్యయనం చేస్తే ఇట్టే అర్థమవుతుంది. పేదలకు కడుపు నింపాల్సిన అధికారులు అధికారులకు కడుపు నింపుకుంటున్నారు. గ్రామాలలో పరిస్థితి కూడా అలానే ఉంది. పని చేసిన చేయకపోయినా 200 ఇస్తే చాలు మనకు వారానికి 1200 వస్తాయి కదా అనే ధోరణికి ప్రజలు కూడా అలవాటు పడ్డారు. మరి ఆడిట్ జరిగినప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందో వేచి చూద్దాం. దీనిపై జిల్లా అధికారులు దృష్టిసాదిస్తారా లేదా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న..!

## అనారోగ్యంతో రిటైర్డ్ ఎస్సై మృతి



అగ్నిన్యూస్,కంభం(మే8): పట్టణానికి చెందిన రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక్ సిలార్ బాషా గురువారం అనారోగ్య కారణాల రీత్యా హైదరాబాద్ ఆసుపత్రిలో మృతి చెందారు.ఆయన ప్రస్తుతం కంభం పట్టణము లోని కందులాపురం లో నీ ఫైర్ స్టేషన్ వద్ద గల హజ్రత్ బిలాల్ మసీదుకు గౌరవ అధ్యక్షులు గా వ్యవహరిస్తున్నారు. శుక్రవారం కంభం లో అంత్యక్రియలు జరుగుతాయి అని బంధువులు తెలిపారు.





## ఆర్థిక చేయూత అందించిన జనసేన నాయకులు వెలుగు కాశీరావు

అగ్నిన్యూస్,తర్లుపాడు(మే8): మండల కేంద్రం అయిన తర్లుపాడు ఎస్ సి కాలనీలో మొన్నటి రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి పులుకూరి యోహాను రేకుల ఇల్లు ఈదురు గాలి ప్రభావానికి గురైంది. నిస్సహాయ స్థితిలో ఉన్న వారి కుటుంబ విషయాన్నీ కాలనీ వాసులు తర్లుపాడు మండల జనసేన నాయకులు వెలుగు కాశీరావు దృష్టికి తీసుకు రాగ వెంటనే స్పందించి వారికి రేకులు బిగించి, అదనంగ 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పులుకూరి ఆదాము కుటుంబ సభ్యులకు అందజేసినట్లు జిల్లా జాయింట్ సెక్రటరీ ఎన్ వి సురేష్ బాబు తెలిపారు.

## పత్రికా స్వేచ్ఛకు రక్షణ కల్పించాలి





అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే 8): ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా పరిరక్షణకు పత్రికా స్వేచ్ఛకు రక్షణ కల్పించాలి అంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో సి.ఐ .సిహెచ్ ప్రభాకర్ కు, మండల తహసిల్దార్ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ కి వై.పాలెం నియోజకవర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానికల్ మీడియా ప్రతినిధులు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నల్ల బ్యాడ్జీలతో వినతి పత్రాన్ని అందజేశారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అవినీతి ,అక్రమాలను వెలికితీస్తూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే ప్రక్రియలో భాగస్వామ్యం అవుతున్న పత్రికా రంగంపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా భావిస్తున్నామని తెలిపారు.ఎలాంటి కేసులు లేకపోయినా విజయవాడ లోని సాక్షి ఎడిటర్ ఆర్.ధనుంజయ రెడ్డి నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ పై నగర సెంట్రల్ ఏ సి పి దామోదర్ , మాచవరం సి.ఐ. ప్రకాష్ లు తమ సిబ్బందితో ఆయన ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి దురుసు గా ప్రవర్తించడం సరైన విధానం కాదని అన్నారు. సెర్చ్ వారెంట్ అడిగితే చూపించకుండా ఇతర కేసులోని ముద్దాయిలు ఈ అపార్ట్మెంట్ లో ఉన్నారని అందుకే ఈ ప్రాంతంలో తనిఖీ చేస్తున్నామని పొంతన లేని సమాధానం చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు.ఆయన వ్యక్తిగత స్వేచ్ఛ కు భంగం కలిగించడంతో పాటు సమాజంలో పరువు ప్రతిష్టలకు విఘాతం కలిగే రీతిలో పోలీసులు వ్యవహరించారని తెలియజేశారు.ఇది కేవలం సాక్షి ఎడిటర్ పై జరిగిన దాడి మాత్రమే కాదని భవిష్యత్తులో మొత్తం మీడియాపై ఇవే దాడులు, ఆంక్షలుఇలాంటి బెదిరింపులు కొనసాగే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ప్లే కార్డులు ప్రదర్శించి జర్నలిస్టులు నినాదాలు చేశారు...

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ఆర్టీసీ బస్టాండ్ లో గుండెపోటుతో ప్రయాణికుడు మృతి



అగ్ని న్యూస్, పొదిలి (మే 8):ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకుడు మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. వివరాల ప్రకారం దర్శి మండలం కట్ట సింగనపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి బండారు వెంకటేశ్వర్లు (65 ) గుండెపోటుతో చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తీసుకుపోయినట్లు తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికుడు మృతి పట్ల తోటి ప్రయాణికులు అవాక్కయ్యారు.

## రెవెన్యూ సేవల్లో అలసత్వం వహించరాదు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే8): రెవెన్యూ సేవల్లో అలసత్వం వహించరాదని తహసిల్దార్ డి.మంజునాథరెడ్డి సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో తహసీల్దార్ మంజునాథ రెడ్డి అధ్యక్షతన యర్రగొండపాలెం మండలం గ్రామ రెవిన్యూ అధికారులు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ లతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు ఈ నెల 7 వ తేది నుండి రేషన్ కార్డ్ లకి సంబంధించిన 7 సర్వీస్ ల గురించి,జి ఎస్ డబ్ల్యూ ఎస్ నందు సర్వీసులను దరఖాస్తు దారులు అప్లయ్ చేసిన తరువాత కార్యాలయానికి రాకుండా వారి సర్వీస్ లు పరిష్కరించాలనీ, పిడుగుపాటు కి సంబంధించి ప్రజలకి అవగాహన కల్పించాలని సూచించారు. ఏరోజు కారోజు ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలను వెంటనే పరిష్కరించాలని, సర్టిఫికెట్స్ కోసం అర్జీ దారులు కార్యాలయం చుట్టూ రోజులు తిరగకూడదు అని ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని తెలిపినారు.అలాగె ఇతర రెవెన్యూ విషయాలపై చర్చించారు.

## జడ్పీ సీఈఓ చిరంజీవిని కలిసిన బిజెపి నేతలు



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 8): పట్టణంలో పంచాయతీరాజ్ గెస్ట్ హౌస్ నందు గురువారం జడ్పీ సీఈఓ చిరంజీవిని బిజెపి నేత పివి కృష్ణారావు నేతృత్వంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్కాపురం నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఇంకా కొన్ని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని పంచాయతీరాజ్ నిధులతో ఇంకా రోడ్లు గ్రామాలలో వేసి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని జడ్పీ సీఈఓ కి విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, మధ్యల లక్ష్మి, ఏఎంసి డైరెక్టర్ చాతరాజు పల్లి ప్రవీణ్ సతీష్ లు పాల్గొన్నారు.

## సీపీఐ మండల నూతన కమిటీ ఎన్నిక




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే8): యర్రగొండపాలెం మండల సీపీఐ నూతన కమిటీ కార్యదర్శిగా మన్నె సాంబశివ రావు, సహాయ కార్యదర్శులుగా నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు ఈ ఆర్థిక సంవత్సరంలో 2 వేల కోట్లు నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. టి 5 కాలును పుల్లలచెరువు మండలం చిన్న కండలేరు వరకు పొడిగించుటకు కావలసిన నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. యర్రగొండపాలెం పరిసర ప్రాంతంలో విస్తారంగా పండ్లతోటలు ఉన్నాయనీ కావున జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కోరారు. యర్రగొండపాలెం నుండి పుల్లలచెరువు,యర్రగొండపాలెం నుండి త్రిపురాంతకంకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ఈదర హరిబాబు ను పరామర్శించిన కంభం మండల నాయకులు



అగ్ని న్యూస్, కంభం (మే 8): ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,ఒంగోలు మాజీ ఎమ్మెల్యే ఈదర హరిబాబు ను కంభం మాజీ జెడ్పిటిసి సభ్యులు గోగులదిన్నె జయసింహారెడ్డి, సయ్యద్ జాకీర్ హుస్సేన్ లు పరామర్శించడం జరిగింది.ఇటీవల మృతి చెందిన తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా నాయకుడు, నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి పెద్ద కర్మకు అమ్మనబ్రోలు గ్రామంలో హాజరైన జయసింహా రెడ్డి, జాకీర్ హుస్సేన్ లు ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి ఈదర హరిబాబు ను పరామర్శించి ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. హరిబాబు ను పరామర్శించిన వారిలో మాజీ శాసనసభ్యులు చెంచు గరటయ్య కూడా ఉన్నారు




# ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో విస్తృత తనిఖీలు



అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 8): పట్టణంలోని అమరావతి అనంతపురం జాతీయ రహదారిపై గురువారం రాత్రి అర్బన్ సీఐ సురేష్ వాహన తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి కొత్తవారిని ఆయన ఆరా తీస్తున్నారు. ఉగ్రవాదుల దాడుల నేపథ్యంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నామని గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ అన్నారు..

# పిఎస్ కాలనీ లో చట్టాలపై అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్, మార్కాపురం (మే 8): జిల్లా ఎస్పి ఏ.ఆర్. దామోదర్ ఆదేశాల మేరకు, మార్కాపురం సబ్ డివిజన్ డిఎస్పి డాక్టర్ యు. నాగరాజు ఆధ్వర్యంలో, సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు సమన్వయంతో పట్టణంలోని బాపూజీ కాలనీలోని ప్రజలకు ముందస్తు చర్యల్లో భాగంగా, చట్టాలపైన అవగాహన కల్పిస్తూ, గంజాయి ,మద్యం వంటి మత్తు పదార్థాలు సేవించి స్త్రీలను అవమానించటం, హేళనగా మాట్లాడటం, స్త్రీలపై అఘాయిత్యాలకు పాల్పడటం వంటి చర్యలలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని పాల్గొంటే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం అని పట్టణ టు టౌన్ ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ రావు స్పష్టం చేశారు.అత్యాశతో సైబర్ క్రైమ్ మోసగాళ్లు చేతుల్లో మోసపోవద్దు, మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకుంటూ, మీ ప్రాంతంలో ఎవరైనా అనుమానితులు సంచరిస్తుంటే మాకు తెలియచేయండి అని అన్నారు.ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సమన్వయంతో ప్రజలందరూ పోలీస్ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET
WE FOLLOW
STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)